దసరా సమ్మేళ నానికి కిషన్‌రెడ్డికి ఆహ్వానం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

అంబర్‌పేట, అక్టోబర్ 6: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే దసరా సమ్మేళనానికి రావాలని కోరుతూ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి సమితి సభ్యులు ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ముఖ్యసలహాదారుడు కె.దుర్గాప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగం పల్లిరాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, ప్రతినిధులు దోమకొండ కిశోర్, పి.గిరిధర్‌గౌడ్, కె.చంద్రశేఖర్, సి.శ్రీనివాస్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నాంపల్లి నియోజకవర్గం అనిఫ్‌నగర్ డివిజన్‌లోని షాహిద్‌నగర్‌లో రూ.38లక్షల నిధులతో నిర్మించ నున్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రారంభించారు. ఈ పను లను ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశా లతో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి ఎండీ.మూసా పర్యవేక్షించారు. – మెహిదీపట్నం అక్టోబర్ 6

టోలిచౌకిలో కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం నానల్‌నగర్ డివిజన్ టోలిచౌకి మెరాజ్ కాలనీలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్,స్టాండింగ్ కమిటీ సభ్యులు,నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌తో కలిసి పర్యటించారు. – మెహిదీపట్నం అక్టోబర్ 6

మహాగౌరిగా మహంకాళి అమ్మవారు

అంబర్‌పేట, అక్టోబర్ 6 : దసరా శరన్నవరాత్రి ఉత్స వాలు వేడుకగా కొనసాగుతున్నాయి. అంబర్‌పేట నియో జకవర్గంలోని అన్ని ప్రాంతాలలో గల అమ్మవారి దేవా లయాల్లో ప్రత్యేక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా అంబర్‌పేట మహంకాళి అమ్మవారు ఆదివారం శ్రీమహా గౌరీదేవిగా భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. బతుకమ్మకుంట శ్రీమైసమ్మ అమ్మవారు శ్రీలలితదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.పురపెద్దలు రాంపల్లి ప్రభులింగం, డా.రాంపల్లి ప్రేంకుమార్

అన్నపూర్ణదేవిగా శ్రీకృష్ణ శీతల నల్లపోచమ్మ అమ్మవారు

వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం

కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శిం చుకున్నారు. గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్‌లో శ్రీమై సమ్మ అమ్మవారిని శ్రీఅన్నపూర్ణదేవిగా అలంకరించారు.

లలితదేవిగా మైసమ్మ అమ్మవారు

ఈ సందర్భంగా హోమం, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంక టేశ్, కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొని పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఎన్.రమేష్‌గౌడ్, చైర్మన్ జి.ప్రసన్నాంజనేయులు, సి.యాదవరెడ్డి, పి.వెంకటేశ్‌గౌడ్, కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ చైర్మన్ ఎ.రామాగౌడ్, అధ్యక్షుడు సి.శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనచారి, ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జైస్వాల్‌గార్డెన్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, దేవాలయ కమిటీ ప్రతినిధులు

జైస్వాల్‌గార్డెన్ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



కాచిగూడలోని చెప్పల్‌బజార్ దేవాలయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు,మాజీ ప్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆరె మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు

కార్వాన్ క్రాస్ రోడ్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కార్వాన్ ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. – కార్వాన్

అన్నదానం: దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆదివారం బర్కత్‌పురలోని సూర్యభగవన్ దేవాలయంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, రాజు, శ్రీశైలం,ఆజయ్,సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

జాగరణ్‌లో పాల్గొన్న ధూల్‌పేట నవరాత్రి ఉత్సవ సమితి ప్రతినిధులు

ఘనంగా మాతా విశాల్ జాగరణ్

అబిడ్స్, అక్టోబర్ 6: ధూల్‌పేట్ నవరాత్రి ఉత్సవ సమితి 16వ వార్షికోత్సవ మాతా రాణికా విశాల్ జాగరణ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. జాగరణ్ కార్యక్రమానికి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో భక్తులతో కిటకి టలాడింది. జాగరణ్ కార్యక్రమంలో మా శక్తి యువ మండల్ భాగ్యనగర్ ప్రముఖ గాయ కులు ఠాకూర్ రవి సింగ్, సుశ్రీ సాక్షి చోప్రా, రాజన్ కుమార్‌లు భక్తి గీతాలను ఆలపించి భక్తులను పరవశింప చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠి, కార్పొరేటర్లు లాల్‌సింగ్, శశికళ కృష్ణ, జి శంకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్‌లు విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నిర్మల, నీలం గౌడ్, సలహాదారులు ఎం మహేష్, పి రవీం దర్‌సింగ్, ఠాకూర్ విపిన్ రాజ్‌సింగ్, మాడి శెట్టి సదానందం గుప్తా, రాజన్ కుమార్, సచిన్ రాజ్‌సింగ్, రోమీ అరోరా, పి రంజిత్ కుమార్, ఎన్ సందీప్‌సింగ్, రాజు కత్రి, మనోజ్, నితిన్, సంతోష్, సతీష్‌కుమార్, సదాశివ, అశోక్‌బాబు, టి అశీష్ రాజ్‌సింగ్, అక్షయ్‌సింగ్, శ్రీను, అనిల్, ఆనంద్‌కుమార్, ప్రభాకర్, పి అభిషేక్‌సింగ్ పాల్గొన్నారు.

పాడుపు సంఘాల సమస్యలు పరిష్కరించాలి

సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, అక్టోబర్ 6: గోల్నాకలోని ఎస్కే ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం అంబర్ పేట నియోజకవర్గం మహిళా చైతన్య సద స్సును నిర్వహించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దీనికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. అన్ని విభాగాల అధికారులను కూడా సమావేశానికి హాజరయ్యారు. మహి ళా పొదుపు సంఘాల సభ్యులు చెప్పిన సమ స్యలను అక్కడే ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి తాను కృషి చేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణా యాదవ్, కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమారమేష్‌యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు ఎక్కాల నందు, ఇ.అజయ్‌కు మార్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

ఎంఏ కలీంకు న్యాయం చేయాలి

కేఎస్ కృష్ణ,సుప్రీంకోర్టు న్యాయవాది, లీగల్ ఇండియా ట్రస్టు చైర్మన్

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 6: న్యాయవాది ఎంఏ కలీంపై మాదన్నపేట పోలీసులు చేసిన దాడిని లీగల్ ఇండియా ట్రస్ట్ చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయ వాది కేఎస్ కృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో ఖండించారు. న్యాయవాది ఎంఏ కలీంపై పోలీసులు దాడి చేయడంతో పాటు తీవ్రంగా గాయాలపాలు చేసి ఉస్మానియా దవాఖానలో చేర్పించడం దారుణమన్నారు. మాదన్న పేట పోలీసులపై చర్య లు తీసు కోవాలని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్,తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని ఆయన కోరారు.అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కోసం తక్షణమే డిమాండ్ చేయాల్సిన సమయం ఆసన్నమైం దన్నారు.

కనకదుర్గ నాగలక్ష్మి అమ్మవారి ఆలయంలో.. పూజలు

దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం బషీర్‌బాగ్ కనకదుర్గ నాగలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైష్ణోదేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ఆయన పూజలు నిర్వహించగా ఆలయ నిర్వాహకులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సత్కరించారు. ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామరాజు, గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్మ, సభ్యులు రమేష్ యాదవ్, శ్రీనివాస్ అలియాస్ శ్రీశైలం, రవీందర్, అనిల్, బాక్సర్ అశోక్, నాయకులు ఆల పురుషోత్తం రావు, రాంచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.– అబిడ్స్

కమిషనర్‌ను కలిసిన బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ బి.పద్మావెంకట రెడ్డి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకట రెడ్డి పాల్గొన్నారు. –అంబర్‌పేట

రోడ్డుపై నిర్మించిన నిర్మాణాలు

తొలగించని నిర్మాణాలతో కుచించుకుపోయిన రోడ్డు

దర్జాగా రోడ్డు కబ్జా

ట్రాఫిక్ జామ్- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

చార్మినార్, అక్టోబర్ 6 : రోడ్డును ఆక్రమించుకుని దర్జాగా షట ర్‌లు వేసి కొందరు వ్యాపారాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తు న్నారు. సంతోషన్‌నగర్ సర్కిల్ పరిధిలోని గౌలిపుర డివిజన్‌లోని ఉప్పుగూడ రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి కొన్ని ప్రైవేట్ ఆస్తు లను జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించారు. రోడ్డు విస్తరణలో ఇండ్లను కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున నష్ట పరిహారాన్ని అందించారు. ఇళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు రోడ్డు విస్త రణకు అవసరమైన స్థలాన్ని సేకరించి పనులు పూర్తి చేసి కొత్త రోడ్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. రెండు, మూడేళ్లు గడి చిన తరువాత ప్రస్తుతం ఉప్పుగూడ నుంచి ఛత్రినాక వెళ్లే మార్గం లోని తొవ్వల బావి మైదాన్ వద్ద 18-7-607/2/a ఇంటి యజ మాని ప్రభుత్వం నిర్మించిన రోడ్డుపైనే రెండు షటర్లు నిర్మాణాలను పూర్తి చేసి స్థలాన్ని ఆక్రమిస్తున్నాడు. ఫలితంగా ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు కొందరు సంతోశ్‌నగర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

త్వరలో తొలగిస్తాం

సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి తొలి ప్రాధాన్యతను అందిస్తున్నాం. ఉప్పుగూడ తొవ్వల బావివద్ద రోడ్డుపై జరుగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు అందుకున్నాం. నోటీసులు జారీ చేసి త్వరలోనే వాటిని తొలగిస్తాం.
-టౌన్‌ప్లానింగ్ ఏసీపీ స్వామి నాయక్

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ హనుమాన్ ఆలయం సమీపంలో ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో దేవీ శరన్న వరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయ కమిటీ అధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య మహిళా కార్మికు లకు చీరలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు గరిశె నర్సింగ్ రావు,ఇంద్రసేనారెడ్డి,నాగేంద్ర ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం

ఆక్రమణలను తొలగించండి

అంబర్‌పేట, అక్టోబర్ 6: అంబర్‌పేట ప్రధాన రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అంబ ర్‌పేట బొడ్రాయి(పోతలింగన్న) మందిరం పునఃనిర్మించడానికి స్థలం కేటాయించాలని, ఇ.నెం.2-2-400 స్థలంలో ఉన్న ఆక్రమణ లను తొలగించాలని కోరుతూ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు జీహెచ్ ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివా కర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బొడ్రాయి పోతలింగన్న ఉన్న ప్రాంతం బహి రంగంగా ఉండాలని, బొడ్రాయిపైన సూర్య కిరణాలు, వర్షం కురవాలని శాస్త్ర ప్రకారంగా బొడ్రాయిని మరో చోట పునఃప్రతిష్ఠించాలని చెప్పారు. ఈ స్థలానికి సంబంధించిన యజ మానులు రోడ్డు విస్తరణలో భాగంగా స్థల యజమానులకు జీహెచ్‌ఎంసీ డబ్బులు చెల్లిం చారని, అయినా కూడా ప్లాస్టిక్ కవర్‌తో ఆ స్థలాన్ని పూర్వ యజమానులు కబ్జా చేయడం జరిగిందని డీసీ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బి.మల్లికార్జున్‌గౌడ్, బొడ్రాయి పునఃనిర్మాణ కమిటీ కన్వీనర్ సి.శ్రీనివాస్‌ము దిరాజ్, ప్రతినిధులు డి.జగన్, పి.మహేందర్ గౌడ్, జెల్లి శ్రీమంత్‌గిరి, పి.రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ వైద్యుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు

ఉస్మానియాలో నిర్వహించిన కాంట్రాక్టు వైద్యుల ఇంటర్వ్యూల కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి,దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ డాక్టర్ రాఖేష్ సహాయ్,దవాఖాన సీఎస్ ఆర్ఎంవో-1 డాక్టర్ జయకృష్ణలు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 6: కాంట్రాక్టు సివిల్ అసిస్టెంట్ సర్జన్ వైద్యుల నియామకాల కోసం ఉస్మానియా దవాఖానలో ఆదివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సభ్యులు దవాఖానలో కాంట్రాక్టు పద్ధతిలో సీఏఎస్ వైద్యుల భర్తీ కోసం సర్టిఫి కెట్ల వెరిఫికేషన్,ఇంటర్వ్యూలను నిర్వహిం చారు.కాగా ఈ కమిటీలో సభ్యులుగా హైద రాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడి షనల్ కలెక్టర్ వెంకటచారి,దవాఖాన సూప రింటెండెంట్ డాక్టర్ డాక్టర్ రాఖేష్ సహాయ్, ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్రకుమార్, దవాఖాన సీఎస్ ఆర్ ఎంవో-1 డాక్టర్ జయకృష్ణ, కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాలకొండ రెడ్డి(కే ఎంకే రెడ్డి),జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ ప్రేమ్ సాగర్‌లు ఉన్నారు.
20 పోస్టులకుగాను 133 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని,వారి ధృవీకరణ పత్రాల పరిశీలన కోసం నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలను నిర్వహిం చినట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాఖేష్ సహాయ్ పేర్కొన్నారు. ఎంబీబీఎ స్‌లో సాధించిన మెరిట్, రిజర్వేషన్‌లు, దివ్యాంగులు,ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ క్యాటగిరిలను పరిశీలించి తుది నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా

వైద్య సేవలు

డాక్టర్ రాఖేశ్ సహాయ్

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 6. కార్పొరేట్‌కు దీటుగా ఉస్మా నియా దవాఖా నలో పేద రోగు లకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అన్ని విభాగాల సమన్వయంతో కృషి చేస్తున్నట్లు దవాఖాన సూపరింటెం డెంట్ డాక్టర్ రాఖేశ్ సహాయ్ తెలిపారు. ఇటీవల ప్రభుత్వ ం ఆయనను సూపరిం టెండెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రోగుల రద్దీ ఇటీ వల కాలంలో గణనీయంగా పెరిగింద న్నారు. మెరుగైన వైద్య సేవలను అంద జేస్తున్నట్లు ఆయన వివరించారు. రోగు లకు వైద్య సేవలను అందించేందుకు సూపర్ స్పెషాలిటీ వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉన్నారని వివరించారు. దవాఖాన శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్మించేందుకు నిర్ణయిం చడం అభినందనీయమన్నారు.

పూజలు: అంబర్‌పేట ప్రేంనగర్‌లో అమ్మవారి మండపంలో పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ అనంతరం వారిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.

ఉచిత వైద్య శిబిరాలను

సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కాచిగూడ,అక్టోబర్ 6: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చినప్పుడే తగిన గుర్తిం పు ఉంటుందని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహా లక్ష్మి అన్నారు. బర్కత్ పుర జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల కోసం స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో చర్మ,జుట్టు,బీపీ, షుగర్, తది తర పరీక్షలు దాదాపు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సెంట్రల్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, బ్లాక్‌బెల్టులు కరీం,శ్యామ్‌కుమార్,అమృతారెడ్డి, గణ సంతోషిని రెడ్డి,షైనీ, వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి



కార్వాన్‌లోమహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న శివ కుండలిని ఆశ్రమం పరమ పూజ్య జీవేశ్వర యోగి

కార్వాన్, అక్టోబర్ 6: ప్రతి మనిషి తన జీవితంలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకొని తద్వారా ప్రశాం తమైన, సుఖమయ జీవితం గడపాలని శివ కుండలిని ఆశ్రమం, పరమ పూజ్య జీవేశ్వర యోగిజీ అన్నారు. ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించా లనే తపనతో ఆదివారం కార్వాన్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆయన దాదాపు 2 వేల మంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకొని ధ్యానం, యోగా మార్గంలో నడు స్తూ ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అంది స్తున్నట్లు తెలిపారు. విజయదశమిని పురస్కరించుకొని తన తల్లి సూచనల మేరకు మహిళలకు ఉచిత చీరల పంపిణీ గత ఏడాది నుంచి ప్రారంభించినట్లు తెలిపారు.

10 నుంచి సాయిబాబా ఉత్సవాలు

కాచిగూడ: షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్నాకలోని సాయిబాబా దేవాలయంలో ఈ నెల 10 సాయిబాబా 106వ మహాసమాధి, దేవాలయ 36వ వార్షి కోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గోల్నాక సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ అధ్యక్షుడు కాటం యాదయ్యాదవ్ తెలిపారు. ఆది వారం ఆయన మాట్లాడుతూ ఉదయం 5:15 నిమిషాలకు కాగడ హారతి, 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు అర్చన , 7.45 నిమిషాలకు కలశస్థాపన, 8 గంటలకు ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం 6:15 నిమిషాలకు సంధ్యాహారతి తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్ఎస్ఎస్ నిర్వహించే విజయ దశమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గుడిమల్కాపూర్‌లోని పుర వీధులలో కవాతు(పద సంచలన్) నిర్వహించిన స్వయం సేవకులకు దారి పొడవునా పూలు చల్లి స్థానికులు స్వాగతం పలికారు. – కార్వాన్, అక్టోబర్6

దసరా సాంస్కృతిక కార్యక్రమాల్లో అద్భుత ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నామని లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు బోగి బాల్‌రాజ్ అన్నారు. ఆదివారం లంగర్‌హౌ స్‌లో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక పోటీ లను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారి ప్రద ర్శనలను దసరా పండుగ రోజున నిర్వహించే కార్యక్రమంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. – మెహిదీపట్నం